రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి మృతి

మరో ప్రమాదంలో ఒకరికి గాయాలు

చందు(ఫైల్)

సంగెం, మార్చి 27: బైక్‌ను కంటెయినర్ ఢీకొట్టిన ఘటనలో ఇంటర్ విద్యార్థి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని గవిచర్లకు చెందిన ఇంటర్ విద్యార్థి గాలి చందు(18) గురువారం తమ మక్కజొన్న చేను వద్దకు బైక్‌పై వెళ్తున్నాడు. రంగశాయిపేట వైపు నుంచి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ముడిసరుకుతో వస్తున్న కంటైనర్ అతివేగంతో వచ్చి మండలంలోని గవిచర్ల శివారు గుండు రాజు కోళ్లఫాం వద్ద బైక్‌పై వస్తున్న గాలి చందును ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతడిని అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఒకగానొక కుమారుడు మృతి చెందడంతో తల్లి కళావతి రోదనలు మిన్నంటాయి. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్. నరేశ్ తెలిపారు. అలాగే, మరో ఘటనలో ఓ యువకుడు గాయపడ్డాడు. మండలంలోని కుంటపల్లికి చెందిన బోనాల రఘు మొండ్రాయిలో తన అక్క ఇంటి వద్ద బర్రెల నుంచి పాలు సేకరిస్తున్నాడు. రోజూ కుంటపల్లి నుంచి మొండ్రాయికి వస్తుంటాడు. గురువారం సాయంత్రం కుంటపల్లి నుంచి మొండ్రాయికి బైక్‌పై వస్తుండగా తిమ్మాపురం వద్ద అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. రఘు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఎంజీఎం దవాఖానకు తరలించారు.

బహిరంగ సభకు జన సమీకరణ చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్వరరావు

పర్వతగిరి, మార్చి 27: వరంగల్ నగరంలో ఏప్రిల్ 27న నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు జన సమీకరణ చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ స్థాపించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ సభ నిర్వహిస్తున్నదని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత పాల్గొననున్న ఈ సభకు ప్రతి కార్యకర్త హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ లూనావత్ పంతులు, రైతుబంధు మాజీ జిల్లా సభ్యుడు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు బండి సంతోష్, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు చిన్న మాధవరావు, ధర్నోజు దేవేందర్, యూత్ మండల అధ్యక్షుడు బూర శ్యామ్ గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు జీడి గట్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా రవి, మహిళా అధ్యక్షురాలు బరిగల విజయ, గ్రామ అధ్యక్షుడు మాసాని వెంకట్, భూక్యా వీరన్న, దేవీలాల్, నాయకులు చిరుత విజయ్, భద్రూనాయక్, దొమ్మటి రాజు, కందికట్ల ప్రవీణ్, రవీందర్, సురేశ్, వెంకన్న పాల్గొన్నారు.

ఎస్ఎల్‌టీఏ ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

పోచమ్మమైదాన్, మార్చి 27: ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంస్థ(ఎస్ఎల్‌టీఏ) ద్వారా సన్మానించనున్న ఉత్తమ ఉపాధ్యాయులను నిర్వాహకులు ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన 32 మంది ఉపాధ్యాయులను సత్కరించనున్నట్లు చక్రవర్తుల శ్రీనివాస్ తెలిపారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల్లో ఆరుగురు ఉండగా, వారిలో కాశెట్టి రాజన్న(ములుగు), అన్నపూర్ణ (జయశంకర్ భూపాలపల్లి), ఎం.సునీతారాణి(హనుమకొండ), ఎరబాటి లక్ష్మీనారాయణ(వరంగల్), గుమ్మడి లక్ష్మీనారాయణ(మహబూబాబాద్), కె.నర్సింహారెడ్డి(జనగామ), తెలుగులో 9 మంది ఉండగా, వారిలో గుంటి విష్ణుమూర్తి, ఎస్.లత, వంగ వంశీకృష్ణ, ఎస్.మురళి, ఎ.రామకృష్ణ, పి.అరుణ, దాట్ల పద్మ, పి.రవీందర్, ఎస్.ఉదయశ్రీ ఉన్నారు. హిందీలో 8 మంది ఉండగా, వారిలో జి.భానుప్రసాద్, బోడ వినోద, జి.స్వర్ణలత, కె.పద్మజ, డి.రమాదేవి, జి.వెంకటేశ్వర్లు, పి.రాజు, బి.వీరభద్రయ్య, ఆంగ్లంలో 9 మంది ఉండగా, వారిలో కె.శ్రీనివాసరెడ్డి, కె.సంపత్, కె.రవికుమార్, టి.నరేందర్, ఆర్.శ్రీధర్, ఎస్.మమత, బి.అనిత, బి.సత్యనారాయణ, టీవీరావు ఉన్నారని ఆయన వివరించారు. వీరికి హనుమకొండలోని షిర్డీ సాయిబాబా మందిరం హాలులో 28న సాయంత్రం 5.30 గంటలకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తామని తెలిపారు.

'కాంగ్రెస్‌లో చేరలేదు'

రాయపర్తి, మార్చి 27: మండలకేంద్రంలోని ముస్లిం బజార్‌లో గురువారం కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరారని ప్రకటించడం అవాస్తవమని బీఆర్ఎస్ రాయపర్తి గ్రామ అధ్యక్ష కార్యదర్శులు ముద్రబోయిన సుధాకర్, చందు రామ్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్‌ను ఎవరూ వీడలేదని, కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని హితవుపలికారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST OF DOCUMENTS

★I, **PITTA RAJU S/o VENKATAIAH,** H.No. 31-3-1212, Parimila Colony, Hanumakonda City & Dist-506370. T.G., Have Lost my Original Link Documents. While traveling from My Residency Parimila Colony to KUC 'X' Road, Hanumakonda. **1) Sale Deed No. 5075 of 2015, 2) GPA. Doc.No. 10134 of 2017, 3) Sale deed No. 25236 of 2018, SRO, Warangal (R.O).** If anybody found Please inform me. **Cell: 9849630305.**
NTW-6577

PLOT FOR SALE

★**వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి** దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

29న వారాంతపు సంత వేలం

నెక్కొండ, మార్చి 29: నెక్కొండలో ప్రతి మంగళవారం నిర్వహించే వారాంతపు సంత వేలాన్ని ఈ నెల 29న మరోసారి నిర్వహించనున్నట్లు కార్యదర్శి సదానందం తెలిపారు. మేకలు, గొర్రెల రహదారికి రూ. 4.50 లక్షలు, తైబజారుకు రూ. 1.50 లక్షల డీడీని కార్యదర్శి నెక్కొండ పేర తీసి 28న సాయంత్రం ఐదు గంటల్లోగా జీపీ కార్యాలయంలో అందజేయాలని కోరారు. డీడీతో పాటు ఆరు లక్షల విలువైన ఆస్తి పత్రాలు, మేకలు, గొర్రెల రహదారికి రూ. 6 వేలు, తైబజార్‌కు రూ. 5 వేల ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ టెండర్లు ఖరారు

రాయపర్తి, మార్చి 27: మండలకేంద్రంలో వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని గ్రామ పంచాయతీ వాణిజ్య సముదాయాల భవనాల నిర్వహణ కోసం గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏడాదికి బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీవో కూచన ప్రకాశ్, కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్ సమక్షంలో జీపీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆరు గదులకు వేలం నిర్వహించారు. వాణిజ్య భవనాల సముదాయం అద్దెల రూపంలో జీపీకి ప్రతి నెలా రూ. 34,900 ఆదాయం సమకూరనున్నట్లు వారు తెలిపారు. 5వ నంబర్ గది ఖాళీగా ఉందని, ఔత్సాహికులు సంప్రదించాలని కోరారు.

మేళా.. రైతులకు చక్కని వేదిక

- **యంత్రాలు సరసమైన ధరలకు లభిస్తాయి**
- **ఆదాయ పెంపునకు స్టాళ్లు ఉపయోగపడతాయి**
- **ముగింపు కార్యక్రమంలో కలెక్టర్**

స్టాళ్ల నిర్వాహకులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేస్తున్న కలెక్టర్ సత్యశారద

కరీమాబాద్, మార్చి 27: రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలకు ఈ మేళా ఓ చక్కని వేదిక అని కలెక్టర్ సత్యశారద అన్నారు. స్మాల్ ఫార్మర్స్ అగ్రిబిజినెస్ కన్సార్టియం, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా వరంగల్ నగరంలోని నక్కలపల్లి రోడ్డులో నిర్వహించిన మేళా గురువారం ముగిసింది. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరై 40 స్టాళ్ల నిర్వాహకులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుడూ ఇలాంటి అవకాశాలను ప్రతి రైతు వినియోగించుకోవాలని సూచించారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా ఉత్పత్తి సంఘాల నుంచి కొనుగోలు చేయడం ద్వారా యంత్రాలు, పనిముట్లు, ఇతర ఉత్పత్తులు అందుబాటు ధరల్లో ఉంటాయన్నారు. చిన్న, సన్నకారు రైతుల మార్కెట్ సంబంధాలు మెరుగుపర్చి ఆదాయం పెంచడం కోసం స్టాళ్లు ఉపయోగపడతాయన్నారు. ఉత్పత్తుల ప్రదర్శనతోపాటు అమ్మకం ద్వారా ఉత్పత్తిదారులకు ప్రచారంతోపాటు ఆదాయం సమకూరుతుందన్నారు. మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్, జిల్లా సహకార శాఖ అధికారి నీరజ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఉమారెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రిత్వ శాఖ అధికారి, డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రమన్‌సింగ్, డీఏవో అనురాధ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్మోహన్‌రావు, నాబార్డు ఏజీఎం రవి, వరంగల్ లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న, జిల్లావ్యవసాయ, అనుబంధ శాఖల మండల క్లస్టర్, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. కాగా, రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళా నిర్వహణలో అధికారుల సమన్వయ లోపం కనిపించింది. జిల్లాలో ఏర్పాటు చేసిన ఇంతటి రాష్ట్రస్థాయి మేళా నిర్వహణ తూతూ మంత్రంగా సాగిందన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

విత్తన స్టాల్‌ను పరిశీలిస్తున్న రైతులు

'కులగణన చేసి బీసీల వాటా ఇవ్వాలి'

కరీమాబాద్, మార్చి 27: దేశవ్యాప్తంగా కులగణన చేసి బీసీల వాటా ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగికార్ రవీందర్ కోరారు. కరీమాబాద్‌లో పిట్ట రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన గురువారం బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సాంబయ్య, మహేశ్, పాడల కృష్ణమూర్తి, చల్లా సత్యనారామణ, నెల్లుట్ల సాంబశివుడు, మారోజు భరత్, పనికర యాకయ్య పాల్గొన్నారు.

రైతులు దరఖాస్తు చేసుకోవాలి

నర్సంపేట, మార్చి 27: వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని నర్సంపేట ఏడీఏ కేతిరి దామోదర్‌రెడ్డి సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024–25 (ఎస్ఎంఎంఎం)లో భాగంగా నర్సంపేట డివిజన్‌కు రాయితీపై యంత్ర పరికరాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం చేస్తున్న మహిళా రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులని, పనిముట్లు కావాల్సిన వారు శుక్రవారంలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పాస్టర్ హత్యపై నిరసన

పోచమ్మమైదాన్/నెక్కొండ, మార్చి 27: ఏపీలోని రాజమండ్రిలో పాస్టర్ పగడాల ప్రవీణ్‌ను దారుణంగా హత్య చేశారని, గ్రేటర్ వరంగల్ క్రిస్టియన్ ఫెలోషిప్ కార్యవర్గ సభ్యులు తెలిపారు. 19వ డివిజన్ లక్ష్మీపురంలోని బెతెస్త బాఫిస్ట్ చర్చిలో క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, పోలీసులు స్పందించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అలాగే, పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై నెక్కొండలో పాస్టర్లు నిరసన తెలిపారు.

నేడు వాహనాలకు బహిరంగ వేలం

నర్సంపేట, మార్చి 27: వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శుక్రవారం బహిరంగ వేలం వేయనున్నట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి గురువారం తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో వేలం వేస్తామని, పాల్గొనే వారు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో ఎక్సైజ్ స్టేషన్‌లో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని కోరారు.

'90 శాతం మాఫీని వినియోగించుకోవాలి'

వరంగల్, మార్చి 27: ఆస్తి పన్నును వన్‌టైం సెటిల్‌మెంట్‌లో భాగంగా ప్రభుత్వం అపరాధ రుసుముపై 90 శాతం ఇస్తున్న మాఫీని బకాయిదారులు వినియోగించుకోవాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 31లోగా ఆస్తి పన్ను బకాయిలు చెల్లించి రాయితీ పొందాలని కోరారు. బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు, బల్దియా మీసేవ కేంద్రాలు లేదా బల్దియా యాప్ ద్వారా ఆస్తి పన్నులు చెల్లించి రాయితీ పొందాలని సూచించారు.

'దుండగులను కఠినంగా శిక్షించాలి'

వరంగల్, మార్చి 27: ఖిలావరంగల్ పడమర కోటలోని షెడ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి గొర్రెలను సజీవ దహనం చేసిన దుండగులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల నేతృత్వంలో ప్రతినిధులు కలెక్టర్ సత్యశారదను కలిసి వినతిపత్రం అందజేశారు. గొర్రెల ఫామ్ ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న యజమానిపై కక్షతో కొంతమంది షెడ్‌కు నిప్పంటించడంతో 360 గొర్రెలు సజీవ దహనం అయ్యాయని కలెక్టర్‌కు వివరించారు. రూ. 50 లక్షలు నష్టపోయి సర్వం కోల్పోయిన బాధితుడికి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఎం నాయకులు తగూర్ భవానీ, పసునూటి వేణు ఉన్నారు.

మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

పోచమ్మమైదాన్, మార్చి 27: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 2 వరకు నాలుగు రోజులు ప్రకటించారు. 29న అమావాస్య బంధు, 30న ఉగాది, 31న రంజాన్, ఏప్రిల్ 1న రంజాన్ మరుసటి రోజు సెలవులు ఉంటాయని, తిరిగి బుధవారం మార్కెట్ పునఃప్రారంభం అవుతుందని మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు గమనించాలని సూచించారు.

జీపీ కార్మికుల సమస్యలపై ఉద్యమించాలి

నర్సంపేట, మార్చి 27: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. మహేశ్వరం జీపీ కార్యాలయ ఆవరణలో గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఏప్రిల్ 5న నారాయణపేటలో జరగనున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజు, రవి, రమేశ్, అశోక్, చారి, శ్రీను పాల్గొన్నారు.

వివాదాస్పద భూమిపై తహసీల్దార్ విచారణ

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

నల్లబెల్లి, మార్చి 27: తాత అమ్ముకున్న భూములకు మనవడు కోర్టు నోటీసులు పంపుతున్న వైనం మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. మండలంలోని మేడెపల్లి, రాంపూర్ గ్రామాలకు సంబంధించిన ఏజెన్సీ అటవీ భూములను ఖాజామొయినొద్దీన్ 1970కి పూర్వం ఈ ప్రాంతంలో జమిందారుగా ఉంటూ సుమారు 3 వేల ఎకరాలు బిల్ మక్తా పట్టా చేయించుకున్నట్లు తెలిసింది. ఈ గ్రామాలకు వలస వచ్చిన రైతులు పెరుమాండ్ల బాబు, కాడబోయిన సదానందం, పూజారి సురేశ్, కన్నెబోయిన శ్రీను, నడిగొట్టు రవి, ఆవుల యాకయ్య, నడిగొట్టు కొమురయ్య, జకిలం సువర్ణతోపాటు మరో వందమంది రైతుల తాతముత్తాలు ఖాజామొయినొద్దీన్ వద్ద కొనుగోలు చేశారు. నాటి నుంచి నేటి వరకు రైతులు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో ఖాజామొయినొద్దీన్ మనవడు మహ్మద్ రఫీయొద్దీన్ తన తాత ఎవరికీ భూములు విక్రయించలేదని వంద మంది రైతులకు ఆయన నోటీసులు పంపించాడు. కలెక్టర్ ఆదేశాలతో తహసీల్దార్ ముప్పు కృష్ణతోపాటు ఐటీడీఏ అధికారి విజయ్, సర్వేయర్ మల్లయ్య గురువారం మేడెపల్లి, రాంపూర్ గ్రామాలకు చెందిన సర్వే నంబర్ 160, 159/31/7/5, 159/31/13తోపాటు అనేక సర్వే నంబర్లలోని భూములపై సర్వే చేసేందుకు వచ్చారు. దీంతో రైతులు అధికారులను అడ్డుకున్నారు. తహసీల్దార్‌ను వివరణ కోరగా.. బహిరంగ విచారణ చేపట్టామని, రైతుల వాంగ్మూలాలను రికార్డు చేసి కలెక్టర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు.

'25 టైమ్స్ జరిమానాలు రద్దు చేయాలి'

మేయర్ సుధారాణికి పూలమొక్క అందజేస్తున్న ప్రతినిధులు

వరంగల్, మార్చి 27: సెల్ఫ్ అసెస్‌మెంట్‌లో ఇచ్చిన తప్పుడు సమాచారంతో అపార్ట్‌మెంట్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఆస్తి పన్నుపై 25 టైమ్స్ ఫెనాల్టీలు విధించారని, దాన్ని రద్దు చేయాలని ట్రైసిటీస్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు మేయర్ సుధారాణిని కోరారు. గురువారం ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. అపార్ట్‌మెంట్ బిల్డర్ ఇచ్చిన తప్పుడు సమాచారం వల్ల ప్లాట్ల యజమానులు జరిమానాలు భరించాల్సిన పరిస్థితి వస్తుందని వారు మేయర్‌కు వివరించారు. 25 టైమ్స్ ఫెనాల్జీ చెల్లించకుంటే రెగ్యులర్ పన్ను తీసుకోవడం లేదని వారు వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ట్రైసిటీస్ అపార్ట్‌మెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి, ప్రతినిధులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, బచ్చు ఆనందం, జిల్లా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వోడ్నాల నరేందర్, మారినేని వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు.

ఆర్డీవో గారూ... సమస్యలు పరిష్కరించరూ..

ఆర్డీవో ఉమారాణి చిత్రపటంతో బీక్షలో కూర్చుని నిరసన తెలుపుతున్న చేస్తున్న గుడిసె వాసులు

నర్సంపేట, మార్చి 27: ఆర్డీవో గారూ... గుడిసెవాసుల సమస్యలు పరిష్కరించరూ... అంటూ నర్సంపేట పట్టణం వరంగల్‌రోడ్డు అంబేద్కర్‌నగర్ గుడిసె వాసులు ఈ సందర్భంగా వేడుకున్నారు. పాత తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెస్పీ, డీబీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారం మూడో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా గుడిసె వాసులు ఆర్డీవో ఉమారాణి చిత్రపటంతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి కల్లెపెల్లి ప్రణయ్‌దీప్, డీబీడీపీఎస్ ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందె రవి, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు విజయ్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దూ, వీహెచ్ జిల్లా అధ్యక్షుడు బాబు రాజు, గవర్‌సింగ్, విజయ్, ప్రవీణ్, రాజు, యాకయ్య, సాంబలక్ష్మి, స్వరూప, రత్నం, సంజీవ్‌కుమార్, రమేశ్ పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్: పరుపాటి

విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జీలు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి, మార్చి 27: విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిర్మలాయపల్లిలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్‌లోని సుమారు 150 మంది విద్యార్థులకు శ్రీనివాస్‌రెడ్డి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సుమారు రూ. 60 వేల విలువైన టై, బెల్ట్, బ్యాడ్జీలు, యూనిఫాం అందజేశారు. అనంతరం మండలకేంద్రంలోని కేసీఆర్ కాలనీలో ఇటీవల గాయపడిన అకీమ్‌పాషా, గట్టికల్‌లో ప్రమాదంలో గాయపడిన చిర్ర వెంకన్నగౌడను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. వెంకటేశ్వరపల్లిలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆయన వెంట ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడ్డి, భూక్యా సురేందర్‌రాథోడ్, జినుగు అనిమిరెడ్డి, పూస మధు, కర్ర రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనంతప్రసాద్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కానరాని పెట్రోలింగ్

- **పేట్రేగుతున్న దొంగలు**
- **భయాందోళనలో ప్రజలు**

ఇటీవల జరిగిన పలు దొంగతనాలు

- ద్విచక్ర వాహనాన్ని బయట పార్కింగ్ చేసి వాకింగ్‌కు ఓసిటీ మైదానానికి వెళ్లొచ్చేసరికి బైక్ మాయమైంది.
- అండర్‌బ్రిడ్జి వద్ద ఉన్న మైసమ్మతల్లి ఆలయంలో వస్తువులు, నగదు అపహరణకు గురయ్యాయి.
- పెరుకవాడలోని చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో నాలుగో సారి దొంగతనం జరిగింది.
- ఉర్సు బొడ్రాయి ప్రాంతంలో ఓ వ్యక్తి విదేశాలకు వెళ్లొచ్చేసరికి ఇంట్లో దొంగలు పడ్డారు.
- ఉర్సు బైపాస్ రోడ్డులోని ఓ కళాశాల ఎదుట నిలిపిన బైక్ చోరీకి గురైంది.
- శివనగర్‌లోని ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. పుప్పాలగుట్టలో ఓ వ్యక్తి ఊరికి వెళ్లొచ్చేసరికి దొంగలు పడ్డారు.
- శివనగర్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో బాటసారులను దొంగలు నిలువు దోపిడీ చేశారు.
- ఉర్సు ప్రతాప్‌నగర్‌లోని ఓ కుటుంబం బంధువుల ఇంటికి వెళ్లొచ్చేసరికి ఇంట్లో దొంగలు పడ్డారు.
- రంగశాయిపేటలో అర్ధరాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

కరీమాబాద్, మార్చి 27: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ కానరాకపోవడంతో దొంగలు పేట్రేగిపోతున్నారని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇటీవలి కాలంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఊరికి వెళ్లొచ్చేసరికి ఇల్లుగుల్ల అవుతున్నదని వాపోతున్నారు. బయట పార్కింగ్ చేసిన వాహనాలు తెల్లారేసరికి కనిపించకుండా పోతున్నాయి. కష్టపడి సంపాదించిన డబ్బులు ఇంట్లో దాచుకుంటే దొంగల పాలవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ లేకపోవడం వల్లే వరుస దొంగతనాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుడి, బడి, ఇల్లు.. ఇలా దొంగలు దేన్నీ వదలడం లేదని చెబుతున్నారు. మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్‌ను బలోపేతం చేసి, వీధుల్లో గస్తీ కాసి ప్రజలు, ఆస్తులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ సర్వసాధారణం

హెచ్ఎం పట్టాభి దంపతులను సన్మానిస్తున్న డీఈవో జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు

గీసుగొండ/సంగెం, మార్చి 27: ఉద్యోగి జీవితంలో రిటైర్‌మెంట్ సర్వసాధారమని డీఈవో జ్ఞానేశ్వర్ అన్నారు. స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎంగా పని చేస్తున్న మిడివెల్లి పట్టాభి విరమణ పొందారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టాభి దంపతులను డీఈవో ఘనంగా సన్మానించారు. జనగామ డీఈవో రమేశ్, యూటీఎఫ్ రాష్ట్ర బాధ్యుడు రవి, యూటీఎ